ఆంధ్రభూమి వివిధ వార్తా సంచిక
ఆదివారం, 14-11-1976.

కలసైన.....

అర్ధరాత్రి పన్నెండు గంటలు కన్ను పొడుచుకున్నా కానరాని కటికచీకటి. ఒక్క నక్షత్రం గూడా కనిపించకుండా ఆకాశమంతా అలుముకున్న కారు మబ్బు. 'కీ' మరీటూ కీచురాళ్ళ రోద.

ఉన్నట్లుండి ఆకాశాన్ని రెండుగా చీలుస్తున్నట్లు కళ్ళు మిరిమిట్లు గొలిపేలా తళుక్కుమని ఓ మెరుపు. ఆ వెనుకనే భూన భోంతరాలు చిర్రెత్తిల్లేటట్లు పెకిల్లుమని ఒక ఉరుము. మహావృక్షాలను సైతం కూకటివ్రేళ్ళతో పెల్లగిస్తుందేమో అన్నట్లు ప్రచండ వేగంతో వీస్తున్న ప్రళయ ప్రభంజనం. ఆ గాలికి తలలను అటూఇటూ ఊపుతూ వల్లగా, పిశాచాల్లా కనిపిస్తున్న పెద్దపెద్ద మర్రివెట్లు.

ఆ పరిస్థితుల్లో రమణాపురానికి దాదాపు మూడుమైళ్ళదూరంలో, చిట్టడివిలో, మట్టిరోడ్డుమీద, బురదలో పైట్లు దిగబడిపోయి. ఆగి ఉన్నది. ఒక ఇక్కెట్టుల కాలం నాటి సర్వీసు.

దానిచుట్టూ అంతవరకూ దానిలో

ఎస్. శేషాచార్య

(గమ్యస్థానం చేరుతామనుకొని) ప్రయాణం చెసి వచ్చిన ప్యాసింజర్లు చిక్కు చిక్కుమంటూ కూర్చుని ఉన్నారు. ఆ సర్వీసు హెడ్‌లైట్ల గ్రుడ్డి వెలుతురు, ఆ కారు చీకటిని కనీసంరెండు గజాలయినా చీల్చలేక యాతనపడుతోంది.

ఇప్పుడో, ఇంకానేవటికో వర్షం వస్తే తమగతి యేమిటని అందరి మనస్సుల్లోనూ భయం పీడిస్తున్నట్లున్నది. మోటువనికి అలవాటుపడ్డ కొందరు ప్రయాణికులూ-కండక్టరూ, డ్రైవరూ క్లీనరూ తలిచి ఆ సర్వీసు మహాకాయాన్ని బయటికి లాగడానికి శాయశక్తులా పాటుపడుతున్నారు. వాళ్ళు పడే శ్రమను కుతూహలంతో, ఒకింత పామరుతాతో గమనిస్తున్న మిగిలిన ప్రయాణీకుల మనస్సుల్లో సర్వీసుబయటికి వస్తుందన్న ఆశ మినుకు మినుకుమంటున్నట్లు వాళ్ళమొఖాలు చెప్పకనే చెబుతున్నాయి.

రోడ్డుప్రక్కన ఉన్న మర్రిచెట్టును ఆనుకొని, ఏకరెట్లెన్నో లెక్కతెలియకుండా నీలుస్తూ, ఆకాశంకేసి అదే పనిగా చూస్తున్నాడు దామోదరం. అతడు ప్రక్కనే ఉన్న రమణాపురం పోవడానికికలిగి టౌనులో సర్వీసెక్కి వస్తున్నాడు. ఆ వూరికి పోవడానికి మార్గాంతరమేమీ లేదుమరి!

మరో పదిహేను నిమిషాల్లో ఊరు చేరవచ్చునని సంతోషపడుతున్న తరుణంలోనే, హఠాత్తుగా సర్వీసు బురదలో దిగబడి, గేరులు మార్చినప్పటికీ, వెనక తగ్రాలు గిర్రున తిరగడమేతప్ప, మరి కదలనసడంతో అతగాడి గుండెల్లో రాయిపడ్డది. అన్నీ సక్రమంగా ఉంటే ఆ సర్వీసు రమణాపురం ఎనిమిది గంటలకే చేరవలసింది. కాని ఆవేళ అదృష్టం బావుండక. ఆ బురదలో కూరుకుపోయి ఏడూ ముప్పావుగంటి (కాబోలు) అక్కడే తపస్సు చేస్తున్నది.

ఎంతోసేపటినుండి దాన్ని బయటికి లాగడానికి శాయశక్తులపడుతున్న వాళ్ల పరిస్థితినిచూచి, సర్వీసు మళ్ళీ కదులుతుందన్న ఆశకు నీళ్లు వదులుతున్నాడు దామోదరం.

రమణాపురం దామోదరానికి అత్తారి ఊరు. పెళ్ళయి సరిగ్గా అరునెల్లయినా కాలేదు. ఉద్యోగ రీత్యా టౌనులో ఉంటూ, సరిలైన అద్దెకొంప దొరక్క

కథానిక

ఒంటరి కాపరాన్ని ఈడుస్తున్న దామోదరం, రెండురోజులు సెలవుపెట్టి, ఆరోజు సాయంత్రం సర్వీసెక్కి (దాన్ని నమ్ముకొని) బయలుదేరాడు. మధురానుభూతుల్లో తేలియాడవలసిన రాత్రి అక్కడ ఆ విధంగా గడచిపోతుంటే అతగాడిగుండె తరుక్కుపోతున్నది.

కొన్నిగంటల శరీరక ప్రయత్నం తర్వాత—"ఇహలాభంలేదు. ఈరాత్రికిక్కడ నిల్చిపోక తప్పదు" అని తేల్చేశాడు డ్రైవరు. ప్రయాణీకుల్లో హాహాకారాలుబయలుదేరాయి,కండక్టరు వాళ్ళను శాంతపరచి, రాత్రికి అందరూ బస్సులోనే ఉండవచ్చునని, తెల్లవారుతూనే ఏదైనా ప్రయత్నం చేస్తామని వర్షంవచ్చినప్పటికీ అట్టే ప్రమాదం ఉండబోదనీ సర్దిచెప్పి. అందరూ బస్సులో యెక్కేందుకు ఒప్పించాడు. దామోదరానికి పట్టుకు అగ్నిపిపీలికాలాంటి అబస్సులో, ఇరుకుగా ఒకరిపీచడకరు కూర్చొని ఆ రాత్రంతా గడపటం సుతరామూ యిష్టంలేదు.

"తెల్లవారాక ప్రయత్నం చేస్తాడట వెధవ! అప్పుడు వీడుచేసేదేమిటి? మూడుమైళ్ళూ నేనే హాయిగా నడచి వెళ్ళగలను" అని కండక్టరును కసితీరా తిట్టుకున్నాడు మనస్సులో.

పోయిన సారి అత్తారింటికిపోయి, మళ్ళీవచ్చేటపుడు తన భార్య సుశీల "రెండోరోజులు సెలవుపెట్టి తప్పకుండా రండి" అని,తను 'చూద్దాంలే'అన్నట్లు చూడడం గమనించి, "సాయంత్రం బస్సెక్కిహాయిగా రావచ్చు ఏంభాగ్యం" అన్నది. అందుకే తాపీ విధంగా రావడం!

"నేను వస్తానని ఎదురుచూస్తూ ఉంటుందేమో సుశీల పాపం!" అనుకున్నాడు దామోదరం. మిగతా వాళ్ళందరూ బస్సులోకి దూరి సీట్లలో కూచున్నారు. దామోదరం యింకా క్రిందనే ఉండడం చూసి."రండిసార్" అని కేకేశాడు కండక్టరు.

దామోదరం యాంత్రికంగా వెళ్ళి తనసీట్లో చతకిలబడ్డాడు. సన్నగా చినుకులు పడుతున్నాయి. హెడ్‌లైట్స్ ఆర్పేసి, లోపలిలైట్లువేశాడు డ్రైవరు. ప్రయాణీకులు విసుగుతో, దుమదుమలాడుతున్న ముఖాలతో బస్సునీబురదనీ ఏకంగా తిడుతూ కూర్చున్నారు. కొందరు అప్పటికే నువికిపాట్లుపడుతున్నారు.

దామోదరం మనస్సులో తళుక్కుమని ఓ ఆలోచన మెరిసింది. 'ఇప్పుడు రమణాపురం నడచివెళ్తే !'—పైకి చూశాడు. పన్నెండూ పదినిమిషాలు "ఒంటిగంటకల్లా చేరుకోవచ్చు!"

కిటికీలోంచి బయటకు చూశాడు. చీకటి, చినుకులు, మెరుపులు. ఉరుములు. గాలి! గుండెలు గతుక్కుమన్నాయి. "ఈ చీకట్లో ఎలా వెళ్ళడం?" కసిసం ట్రాయిలై పేనాతెచ్చుకోనందుకు తనని తాను తిట్టుకున్నాడు.

కాని సహజంగా దామోదరం ధైర్యశాలి. అందుకే ఏదైతే అదే అవుతుందనుకొని, అంతళయంకర వాతావరణంలోనూ వెళ్ళడానికే నిర్ణయించు

(మిగత 5వ పేజీలో)



చారిత్రక, పురావస్తు ప్రాముఖ్యంగల కొండపల్లి దుర్గం

రాష్ట్ర పురావస్తు మ్యూజియంల శాఖ మంత్రి శ్రీ భట్టం శ్రీ రామమూర్తి ఇటీవల కొండపల్లి దుర్గాన్ని స్వయంగా పరిశీలించి. దాని పునరుద్ధరణ అవశ్యకతను. చారిత్రక పురావస్తు ప్రాముఖ్యాన్ని ఈ క్రింది వ్యాసంలో వివరించారు.

-[సంపాదకుడు]

విజయవాడకు వాయవ్యదిశలోనుమారు 20 మైళ్ళ దూరాన విజయవాడ—హైదరాబాద్ రైలు మార్గంలో పశ్చిమదిశన రట్టమైన అడవుల మధ్య ఉవ్వెత్తుగా కానవచ్చే మనోహర దృశ్యం కొండపల్లి దుర్గం.

మధ్య చారిత్రక యుగంలో ఈ కొండపల్లి దుర్గం అత్యంత ప్రముఖ పాత్ర వహించింది.

వెలనాడుగా పేర్కొనబడే రాజమండ్రి—నెల్లూరు మధ్య ప్రాంతానికి పడమటనఆంధ్ర-తెలంగాణాప్రాంతాలు కలిసేచోట నెలకొనడం వల్ల కూడా ఈ దుర్గానికి అత్యంత చారిత్రక ప్రాముఖ్యం లభించింది.

ఈ దుర్గానికి పరిసర ప్రాంతాలుగా ఉన్న కృష్ణా జిల్లాలోని పరిటాల, కొల్లేరులపట్ల. గుంటూరు జిల్లాలోని కోటూరు వద్ద ఇదివరలో వజ్రాల గనులు వెలసి వజ్రాల త్రవ్వకానికి ఎగుమతికి అవకాశంకలిగించిన దృష్ట్యా ఈ దుర్గం సమీపంలోని లోయలలో కూడా వజ్రాల గనుల త్రవ్వకానికి అవకాశాలు కానరాగల వీలున్నది.

చారిత్రక ప్రాముఖ్యం

ఈదుర్గాన్ని క్రీ.శ. 1370-80మధ్య కాలంలో కొండవీడును పాలిస్తున్న అనవేమారెడ్డి నిర్మించాడు. తరువాత ఈ దుర్గం బాహమనీ వంశస్థుడైన మహమ్మద్‌షాహ పైనది. మహమ్మద్‌షా ఈ దుర్గాన్ని పాలించడానికి ఒక సుబేదారును నియమించాడు.

తరువాత 1475 నుండి రెండు సంవత్సరాలపాటు తెలుగు దేశమంతటా కనీ వినీ ఎరుగని కాటకం ఏర్పడగా కొండపల్లిలోనిహిందువులుసుబేదారుపై తిరుగుబాటుచేసి అతనిని చంపివేసి తమ రక్షణకై ఒరిస్సాను పాలిస్తున్న గజపతిని ఆహ్వానించారు. ప్రజల ఆహ్వానం సహకారాలతో గజపతి కొండపల్లి దుర్గాన్ని స్వాధీనం చేసుకున్నాడు. ఈ విషయం తెలిసిన మహమ్మద్ షా 1478 లో ఒరిస్సాపై దండెత్తి ఒరిస్సా రాజధానిని ముట్టడించి ప్రజానీకాన్ని సామూహికంగా హత్యచేసి, ఆ ప్రదేశాన్నంతటినీ శ్మశానంగా మార్చివేశాడు. తర్వాత కొండపల్లికి తిరిగి వచ్చి కొండపల్లి దుర్గాన్ని తన అధీనంలోనికి తీసుకున్నాడు. తర్వాత ముస్లిం సుబేదారులపాలన ప్రారంభమై మొదటి సుబేదార్ ముస్తఫా పేరిట ఈ దుర్గానికి ముస్తఫా నగర్ అని పేరు పెట్టాడు.

1516 లో శ్రీ కృష్ణ దేవరాయలు కొండవీడుని స్వాధీనం చేసుకొని కొండపల్లికి దండెత్తి వచ్చి మూడు నెలల పాటు ఈ దుర్గాన్ని వైన్యాలతో ముట్టడించి స్వాధీనం చేసుకున్నారు అనంతరం ఒరిస్సాపై దండెత్తి గజపతి భార్యను, కుమారుణ్ణి బందీలుగా పట్టుకున్నారు. ఈ పరిస్థితిలో గజపతి చేసేది లేక తన కుమార్తెను శ్రీ కృష్ణ దేవరాయలకిచ్చి వివాహం చేయడానికి సమ్మతించి తన రాజ్యాధికారం చేజారిపోకుండా సంధి కుదుర్చుకున్నాడు. (కాంచీపురంలోని వరద రాజస్వామి దేవాలయంలోని శిలా శాసనాలలో శ్రీ కృష్ణ దేవరాయలు ఉదయగిరిని జెల్లించొండను, విసుకొండను, కొండవీడును, బెజవాడను, కొండపల్లిని, రాజమండ్రిని స్వాధీనంలోనికి తెచ్చుకున్నట్లు వివరించబడి ఉన్నది)

1529-30 మధ్య శ్రీ కృష్ణ దేవరాయలు మరణానంతరం కొండపల్లి వాలదులను పలువురిని సుల్తాన్ కులీ కుతుబ్‌షా వంశస్థులు జయించి తిరిగి కొండపల్లి దుర్గాన్ని ముస్లిముల పాలనక్రిందకి తెచ్చారు.

నిర్మాణ విశేషాలు పురావస్తు ప్రాముఖ్యం

కొండపైన నిర్మించిన ఈ దుర్గాన్ని చేరడానికి కొండ తూర్పు భాగాన నిర్మించిన అనేక మెట్ల ఎక్కి పైకి వెళ్ళవలసి యుంటుంది.

కోటచుట్టూ ఎత్తైన రాతిగోడలు నిర్మించారు. గజాలు చేరబోయే ముందుగా పెద్ద తటాకం కానవస్తుంది వర్షాలు కొరవడినప్పుడు ప్రజలకు మంచినీటి సౌకర్యానికై తటాకం లోపలనే పలుదావులనుకూడా నిర్మించారు. ఈ తటాకంనుండి కోటలోనికి నీటి సరఫరాకై వర్షియస్ చక్రాల సహాయంతో నీటిని పైకితోడి పంపేవారు. ఈ తటాకానికి ఉత్తరాన భారీ ఎత్తున నిర్మించినగజశాల కానవస్తుంది. అయైనప్పటికీ ద్వారాలతో ఈ గజశాలను నిర్మించాడు.

గజశాలలోని మొదటి అంతస్థుపై కప్పు చాలా భాగం కూలిపోయింది. క్రింది అంతస్థులో రాజు ప్రజల సుద్దేశించి ప్రసంగించేస్థలము మరి కొన్ని స్థలాలూ క్రిందికి కుంగిపోయాయి. ఒక్కొక్క ఏనుగునూ, ఒక్కొక్క గుర్రానికీ ఒక్కొక్క స్థానం ప్రత్యేకిస్తూ నిర్మించిన ఆ గజశాల. అశ్వశాల సందర్శకులదృష్టిని ఆకర్షించేట్లుగా ఉంటాయి.

జెయిల్‌ఖానాలోకూడా త్రైనఆర్చీలు నిర్మించబడి ఉన్నాయి. దాని పాటి గోడల నున్నం పూర్తిగారాలిపోయింది. తిరిగి వాటిని ప్లాస్టరింగ్ చేయవలసి యున్నది.

ఆయువాలు, యుద్ధ పరికరాలు భద్రపరచే లోపిలా ఏ పైపునుండీ గాలి కూడా చొరరాని చీకటి గుయ్యారంగా ఉంటూ లోపలనుండి కుళ్ళువాసన వస్తూ ఉంటుంది. ఈ లోపిలా లోపలి భాగాన్నికూడా ప్లాస్టరింగ్ చేయవలసి యున్నట్టు వాయు సంచారం లేక కుళ్ళు వాసనరాకుండా దీనికి కొన్ని వెంటి లేషన్లు కూడా ఏర్పాటు చేయవలసి యున్నది.

రాణీ మహల్‌లో అందంగా నగిషీ చేసిన వెంటిలేటర్లు ఉన్నాయి అలాగే రాణీవాస కవనాలు ఉద్యానవనాల మధ్య భాగాన నీటిని నిరంతరంగా పైకిచిమ్ముతుండే జలయంత్రాలు నిర్మించబడి ఉన్నాయి. ఇవన్నీ ఇప్పుడు పాడుబడి అంతటా పిచ్చిగా చెట్లు మొలిచి కోటనిస్తేజతని నిరూపిస్తున్నది.

కోటచుట్టూ ఉన్న అడవి చెట్లు, కోట. లోపలి భాగంలోనికి విస్తరించి కోట భవనాలను తీరకు నష్టాన్ని కలిగించాయి. ఈ అడవి చెట్లను సత్వరంగా నరికి తొలగించి వేయవలసి వస్తుంది. ఈ భవనాలు పూర్తిగా ధ్వంసమై పోయే ప్రమాదం ఉన్నది.

కోట నుండి అంజనేయ మంటపం వరకు సరైన మార్గాన్ని నిర్మించడం చెల్లాచెదురుగా కోటలోని పలు ప్రాంతాలలో పడి ఉన్న శిలాగుణలను యాత్రికుల సందర్శనకు అనుకూలమైన ప్రదేశాలలోనికి చేర్చి వాటికై తగు వేదికలు నిర్మించడమూ ఈ కోట పురావస్తు ప్రాముఖ్యం ద్వారా అత్యవసరం.

కోట ప్రహారీ గోడలను వాటిపైన బురుజుల వరకు నిర్మించిన మార్గాలను తిరిగి సక్రమంగా నిర్మించడం కూడా అవసరమే అవుతుంది.

పోచంపాడు నూతన రూపం

స్వాతంత్ర్యానికి పూర్వం, తర్వాత తెలంగాణాలో ఎన్నో చిన్న, పెద్దనీటి పారుదల ప్రాజెక్టులు నిర్మింపబడ్డవి. కాని వాటి వలన ఒక జిల్లాలో ఏ కొద్ది మాత్రమో లాభపడ్డది. కాని తెలంగాణాకు అధీకంగాలాభంచేకూర్చే వీలు స్తోమత ఏ ప్రాజెక్టుకు లేదు. నిజాంసాగర్ వలన నిజామాబాదు జిల్లా నాగార్జునసాగర్ వలన ఈ మధ్య నల్లగొండ ఖమ్మం రెండు జిల్లాలకు మాత్రమే నీటి పారుదల సౌకర్యం కలిగింది. తెలంగాణాలోని 9 జిల్లాలలో ఆ జిల్లాలను సస్యశ్యామలం చేయగలిగే స్తోమత. వీలు. అదృష్టం, ఒక పోచంపాడు ప్రాజెక్టుకే దక్కింది. ఇక

కె. యుసలయ్య

చీఫ్ ఇంజనీర్: పోచంపాడు ప్రాజెక్టు

ముందు కట్టబోయే ప్రాజెక్టులలో కూడా ఇటువంటి ప్రత్యేకత ఏ ప్రాజెక్టుకు లేదు. దీనికారణంగా, తెలంగాణా వ్యవసాయక, ఆర్థిక, పారిశ్రామిక రంగాలలోని ప్రగతి. ఈ ప్రాజెక్టు త్వరితగతి నిర్మాణంపై ఆధారపడి వుండటంలో అతిశయోక్తి లేదు.

గోదావరి, కృష్ణానదులు, వాటి ఉప నదుల, మహాజన సంపద ఈ ప్రాంతంలో ఉన్నది. ఈ మహాజనసంపదను వినియోగించుటకు కావలసిన జలాశయపు ప్రదేశాలు నేర్పరుచు చేయటానికి కావలసిన సారవంతమైనభూమి కూడా ఉన్నది. ప్రాజెక్టు కట్టుటకు కావలసిన కట్టుకు రాయి. కంకర యిసుక. సిమెంటు కాల్వలను త్రవ్వుటకు కావలసిన సాంకేతిక సిబ్బంది. లెబరు ఈ ప్రాంతంలో పుష్కలంగా దొరుకుతుంది.

ఇంతటి సంపదవుండి, వీటిని వినియోగించకుండా, వ్యవసాయకంగా, ఆర్థికంగా పారిశ్రామికంగా వెనుకబడి వుండుట ఒక దురదృష్టం. దీనికిఎన్నో కారణాలు చెప్పుకోవచ్చు. పోచంపాడు ప్రాజెక్టు జేవట్టి పూర్తిచేయటం, ఈ మహాజల సంపద వినియోగంతో ఒక ముఖ్యమైన ప్రయత్నం మేజర్ స్టాప్‌గా భావించవచ్చును.ఎందుకంటే ఇది తెలంగాణాలో 6 జిల్లాలకు లాభం చేకూర్చే వరం కనుక.

ఒక పెద్ద ప్రాజెక్టును చేపట్టాలంటే, ఎన్నో సమస్యలను ఎదుర్కొనవలసి యుంటుంది. వాటిని తగు రీతిగా తీర్చవలసియుంటుంది. అదిలోనే హంసపాదన్నట్లు. పోచంపాడు ప్రాజెక్టు కర్తృం అనుకున్నప్పుడు, హైదరాబాదు రాష్ట్రం విభజన అయింది. దానిలో గోదావరి నీటి తగాదా వచ్చి, ప్రాజెక్టు మంజూరికో అడ్డంకి అయింది. దాదాపు రోజుల తర్వాత. అంటే 1963లో ఈ ప్రాజెక్టుని. పాక్షికంగా 3 లక్షల 70 వేల ఎకరాల సేద్యానికి వీలుగా

(మిగతా 4వ పేజీలో)

నెహ్రూ పుట్టిన దినం

నేడాంతో ఈ దినమ్మే
తేడు పుట్టినట్టి దినము
నవభారత పునస్సారథి
నెహ్రూ పుట్టినట్టి దినము

శాంతిని అయుధము చేసి
భారిని కొత్తమొగ మలచి
ఎర ప్రభుతను పారద్రోలి
పిరంగులకు ఎదురొడ్డిం

నరుడు పుట్టినట్టి. ఎర-
వరుడు పుట్టినట్టి దినము
గాంధికి పెను వారసుండు
ఎనుడు పుట్టినట్టి దినము

మంచిని ప్రేమించినట్టి
మనిషిని ప్రేమించినట్ట
నవహరుండు పుట్టినట్టి
జవహరునీ జన్మదినం

—నిమ్మల అర్జునగౌడు

శ్రీ ముద్రామాయణ మధురస నిష్యందిని-7

గూఢార్థపరిభాష

వ్యవహారోత్కృష్ట సిద్ధాన మయినదై, అనిందం పూర్వములు. నాన్యతో భూతములైన భారతీయ ప్రాచీన వాఙ్మయ సర్వస్వములు నాకు మాత్రమే పరిగ్రహములైనవి. లుప్త శేషములైన వెది పురాణేతి హాసములు. కువ్యాఖ్యా విషమూర్చితములై. దురవగాహములై యున్నవి. ప్రాచీనాచార్యులు జగన్మిథ్యావాదులగుట. శాస్త్రిక చింతనా ప్రాధాన్యము సహనింప దలంయుట వలన. ఆధిభౌతికాధ్యాత్మిక దృష్టికి ప్రాధాన్యత గల్పించి గూఢార్థములు శిక్షిత మొనర్చిన గ్రంథముల సరియగు వ్యాఖ్య నొనర్చు దక్షులు లేమిచే. వాస్తవార్థము నకు దూరములై యున్నవి. ఇవధామర ములరచించిన అనన్య శేషుడీ దురంధరులే గ్రంథ గ్రంథుల పఠనీయ జాలకుండినటుకు. శ్రీ ముద్రయానంది సరస్వతి కతివయోదాహరణములు. తమ ఋగ్వేదాది భాష్యభూమిక యందు గూర్చి యున్నారు.

ప్రాచీనమం హ్యాఖ్యిల్లుండ. నవీనులు మరి వింత పోకడల పాలైనన్నది సత్యము. భారత భాగవత రామాయణ మలనుగురించిన"రగడ"లను ప్రతిదినము పత్రికలందు జూచుచునేయున్నాము వాల్మీకికి భూగోళజ్ఞానము లేదని యొక పండితుడు. భాషా తత్వము, వ్యాకరణము దోష భూయిష్టములైనవని యొక విమర్శకుడు. చారిత్రవాదులుం లభించిన కారణమున నాయా గ్రంథముల వాస్తవికములని యొక భూగర్భ శాస్త్రవేత్త. కాలజ్ఞానము పాటింపనేరని పామరుడు గ్రంథకర్తయని యొక

పి. వి. ఆర్. రావు

విద్యావేత్త, ఇట్లెందరో వాద వివాదములకు లోనైయున్నారు. గతిశాస్త్రిక భౌతిక వాద సిద్ధాంతమునకా గ్రంథము విరుద్ధముగానున్నదనియు. పాత్ర లయందు జీవిత మనస్తత్వము గన్పించుననియు. విచిత్రవాదవిశారదుల వాదిస్కరించి యొక విదుషీమణి ప్రాచీన విమర్శ గ్రంథము ప్రతులన్ని చెల్లియున్నవో గమనించిన రామాయణ విమర్శలకు పాఠకులెంత ప్రాముఖ్యత నిచ్చుచున్నారో విశదమగును.

[ఆయా గ్రంథముల రచయిత లేకనో స్పష్టపరుపక పడిచిన ప్రకృతి శాస్త్రములు పాశ్చాత్య విద్యాప్రభావమున జాతి జీవనమును కాలానుగుణ్య ప్రభావమునకు లోబరచినవి. ప్రకృతి శాస్త్రములు అందువలన నాయా గ్రంథముల లేవని భావించి, అటువిశ్వ విమర్శకులు "నీరస కవిత్వ పరిపుష్టములైన ప్రాచీనగ్రంథములేగ నవీన విజ్ఞాన శాస్త్రము లక్ష్యసంతమను దృష్టిగల పాఠకుల యందా గ్రంథములపై నింకింత విస్పృహ గల్పింప తృషి సల్పుచు స్వకపోలకల్పనల కొన్ని తోడించి. "పేమ్ము గ్రంథములు" వెల్లడించి. భవ సంపాదన కొక సులభమార్గమును గనిపెట్టి స్వోపజ్ఞ వెలయించు కొనుచున్నారు. కొందరిట్లుండ. మరికొందరు సాహిత్యబంధులు. ప్రాచీన సాహిత్యముపై తమ "అభిమానమును" జూపదలకొని. పర్యితదర్శనములైన పూర్వ సిద్ధాంతముల ముద్రించి. తన సంపాదనకు గడంగుచున్నారు. తమ కృతములైన కొన్ని శ్లోకములుద్ధరించి. ఉదాహరించి. సకలు. సమాదిశముల సాహిత్యగోష్ఠులు. స్మృతిలా ప్రకటనలు జరుపుకొని. ఆయా పత్రికలపై నొకతి నొకటు ప్రశంసించుకొని. అభినవ సరస్వతీ శిల్పులను బిరుదముల నలంకరించుకొని. ఇష్టవచన కాలక్షేపములు జేయుచున్నారు. మరికొందరు నవ కవిత్వమను పేర నొక కోవకుకేరి. పూర్వ కవులందులేని కొన్ని కొత్త పోకడలను. ప్రతికలను మార్గదర్శకుల పైతమనియు. గూఢార్థ గర్భితములైన కవనరీతులకు (పూర్వకవులం లక్షణము లేదను భావములో) సృష్టికర్తలపైతి మనియు. సంకేతార్థములతో నిండియున్న కవిత్వమును రచించుచున్నామనియు. ప్రాచీ మెరయుచున్నారు.

ఈ రగడలు రాద్ధాంతము అ కొత్తగా జన్మించినగాపు. సాహిత్య సృష్టి జరిగినప్పటినుండి. సద్భావ, అభిప్రాయ భేదములు. ప్రోద్బోధలు ఉండనేయున్నవి. గావునే "సర్వయా వస్థలే విద్యా" - "పుత్రాదిచ్ఛేత్ పరాజయమ్" మున్నగు లోకోక్తులు వెలసినవి.

సాహిత్య రంగం మిక్కున్నది. వాస్తవార్థము మరుగనుపడుచున్నది. గూఢార్థ గర్భితములైన ఆయా గ్రంథ పంక్తులందు ప్రకృతిశాస్త్రములు లేవాయని విమర్శించువారు వాద వివాదముల జిక్కి దరిగానకున్నవు. కొందరు పుణ్య పురుషులు. వేదములందు ఖగోళము. గణితము. వైద్యము మున్నగు నాధునిక శాస్త్రవిద్యాదుల ప్రస్తావనలున్న భాగములను పునరుద్ధరించి లోకోపకార మొనర్చుచునే యున్నారు.

లౌకికరంగమింకొక పోకడలో నున్నది. అన్యధర్మ పరాయణులైన వారు తమతమ పవిత్ర గ్రంథముల ప్రచారములకై శక్తియుక్తులన్నియు ధారపోయుచు. సంపీ భావతతో మెలగుచుంది. అర్థదర్శనాలంబులు భారతీయులట్టి ప్రయత్నముల దలపెట్టరు. ఎవరే నొక మహాపుడు ప్రయత్నము జేసినను. ప్రోత్సాహము జూపగల కుతూహలముగాని. సహాయము జేయు సహృదయతగాని భరత పుత్రుల యందుగనరాదు. కుల. మత. వర్గ. వైషమ్యములు. రాజకీయములు. శాశ్వతములు. వైనందిని కార్యక్రమాలపములు గల శ్రద్ధ. ఈ అర్థదర్శిద్దరణ ప్రయత్నలేశమును కూడ సేరనుండే కూలద్రోయుచున్నవి. పురాణేతిహాసములు పునరుద్ధరించి నిరసెవరికి బట్టుమా అందుగల రహస్యార్థములు నాయా

(మిగత 4వ పేజీలో)

ఇదిగో
బాధా నివారిణి అదనపు శక్తిగలది
ఎక్కువ చురుకయినది
చాల సురక్షితమయినది
ప్లస్‌ప్రిన్
PLUSPRIN
చాల చురుగ్గా పనిచేస్తుంది!
తలనొప్పి, వీపునొప్పి,
శరీరపునొప్పులు, పంటినొప్పి,
కండరాలనొప్పి, జలుబు,
జ్వరము నుంచి నివారణకు
ఒక విళ్ళచాలు,సురక్షితంగా
మంచి నివారణ
మైగ్రా
ప్లస్‌ప్రిన్ సురక్షితము,
ఎంతయినా
ప్లస్‌ప్రిన్ అనేది ఆస్ప్రిన్
కాదుగా
PLUSPRIN త్వర నివారిణకు 'ప్లస్' శక్తిగలది

హెచ్.టి.సి.
డీసిల్ పంప్ సెట్
సమర్థవంతంగా. వీటిని తోడటానికి సర్వోత్తమమైన సాధనం
తేమతియు 6.5 హా.వ.
ఇంతమించినదా అన్ని
జాతీయ బ్యాంకులచే వ్యవసాయ ఋణాలకు ఆమోదింపబడినది
తయారీదారులు: హెచ్.టి.సి. డీసిల్ ఇంజన్స్ ప్రై. లి.
27/33, నరీమన్ మాన్షన్ రోడ్, బొంబాయి 400 023.
వ్రతివిధులు లేని ప్రాంతాల్లో డీలర్ల నియామకమునకు ఉత్పత్తిదారుని సంప్రదించండి.

(శివ పేజీ తరువాయి)

తున్నారు. బస్సులోని వాళ్ళంతా నీళ్లకు చేరగిలబడి నిద్రపోతూనే ఉన్నారు.

"వెల్లాలి! ఏదోఏమైనా వెళ్ళితీరాలి! అనుకున్నాడు దామోదరం తన అడ్రెం ఉర్‌ని గురించి సుశీలతో గొప్పగా చెప్పి ఆమెను ఆశ్చర్యంలో ముంచెత్తవచ్చు మెల్లగాలేచి బ్యాగ్ తీసుకొని కండక్టరు దగ్గరకు వెళ్ళి అతన్ని తడుతూ! 'ఏమండీ' అన్నాడు.

నిద్రమత్తులో వాలిపోతున్న కను రెప్పల్ని బలవంతంగా పైకెత్తుతూ 'ఏమిట'న్నట్లుచూశాడు కండక్టర్.

"నేను వెళుతున్నాను"

ఒక్కడెబ్బతో కండక్టర్ నిద్రమత్తు వదలిపోయింది. అదిరివడిలేచి. సరిగా కూర్చుని, కంగారుగా అడిగాడు "ఎక్కడికి?"

"సమణాపురం" దామోదరం నీగ రెట్టు వెలిగించుకుంటూ జాలీగా జవాబిచ్చాడు.

"ఇప్పుడా!! ఇంతచీకట్లోనా!" కండక్టర్ బయటి చీకటిని భయం భయంగాచూశాడు.

"అవును" దామోదరం ఒకఅడుగు ముందుకేశాడు.

"ఆగండి వెళ్ళకండి" అమాంతం లేచి అతడికి అడ్డువెళ్ళాడు కండక్టర్.

ఈ గిల్లంతులో మిగిలిన వాళ్ళం దరూ మేలుకున్నారు. అందరూ దామో దరాన్ని ఆ చీకట్లో వెళ్ళవద్దన్నారు. కాని అతడు వినదలచుకోలేదు. "నాకేం భయంలేదు. వెళ్ళగలను" అని ఏడు రుగా నిల్చునిఉన్న కండక్టర్‌ని తప్పు కొని గబగబా బస్సుదిగాడు. మిగతా వాళ్ళంతా 'పీకర్మ అన్నట్లు ఓసారి నిట్టూర్చి మిళ్ళీ నిద్రకుపక్రమించినట్లు తోచిందతడికి.

దామోదరం బస్సుదిగి ఓసారి దట్టంచూశాడు. చీకటితప్ప ఏమీ కని పించడంలేదు. మెరిసినప్పుడు ఓక్షణ కాలం పరిసరాలన్నీ కనిపించి మాయ మవుతున్నాయి. ఒక్కోసారి ఉరిమి నప్పుడు భూమి అదిరిపోతూంది.సన్నగా అతిసన్నగా చినుకులు పడుతున్నాయి. 'టొంయ్' మంటూగాలి వీస్తూంది. కీచు రాళ్లరోదచేస్తున్నాయి. మనక మన గా కనిపిస్తున్న మట్టిరోడ్డు మీద ధైర్యంగా ముందుకడుగుగేశాడు.

కష్టాల్లో ఉన్నవాడి ఆలోచనలకు అంతు ఉండదు. వాటికి అర్థమూ ఉండదు. జరగడానికి యేమాత్రం అవ కాశం లేదని తెలిసిఉండీ—'జరిగితే ఎలా ఉంటుంది' అని యోచిస్తాడు మనిషి.

దామోదరం మామూలు మనిషి. అందుకే అతడూ ఆలోచించాడు.

'తమ్మమాని తెరిచేలోగా యీ సేమాలు ఎక్కడివక్కడ చెదిరిపోయి ఆకాశం నిర్మలమైతే—అనుకున్నాడు.

'టార్చిలైట్లు పట్టుకొని ఓ అరడజను మంది రమణాపురం వెళ్ళేవాళ్లు తారిలో కలిస్తే'—అని అనుకున్నాడు.

'మామగారు నలుగురు మనుషుల్తో బహా ఏదురుగావస్తే'— అని కూడా అనుకున్నాడు.

'ఉత్తరక్షణంలో నేను సుశీలయెదుట నిల్చుని ఉంటే'— అనుకున్నాడు.

ఇన్నింటిలో ఏ ఒక్కటయినా నిజంగా జరుగుతుందా? జరగదని దామోదరానికి తెలుసు! అయినా అత డలా అనుకున్నాడు, అతడూమామూలు మనిషేమరి!

అంతగా నమ్మని వంతుజనల్లో చిక్కుకుని ఉన్నప్పుడు మనిషి మనస్సు వాటిని తాత్కాలికంగా మరచిపోవ డానికి, ఇష్టమైన వివయాల మీదకి మళ్ళుతుంది. ఆ ఊహలో ఏదో తెలి యని ఆనందాన్ని పొందుతుంది.

దామోదరం ఆలోచనలు సహజంగా సుశీల మీదికి మళ్ళాయి. అందులోనూ ఈ సాహసమంతా సుశీల కొరకే నాయేమ!

ఎనిమిది గంటలకో, ఆ తర్వాతో తను వస్తానని తెలుసు సుశీలకు-ఆలోగా తానసీ తెలుసు. తాను వెళ్ళగానే-సాయంత్రం ఆరయినప్పటినుండీ ఎంత ఎదురు చూచిందీ, ఎన్నిసార్లు బయటి గుమ్మంలో నిల్చున్నదీ-తల్లగమ్మతుగా తిప్పుతూ, మెడచుట్టూ చేతులు వేసి, వర్ణించి మరీ చెప్పడం ప్రతిసారీ అల వాటు అయింది.

ఎనిమిది గంటలకుబస్సు వస్తుందనీ, అందులోనే తాను వస్తానని తెలిసినా ఆరు గంటలనుండే కలవరపడే సుశీల-ఎనిమిది దాటి, తొమ్మిది దాటి... పన్నెండు గంటలు దాటినా తను చేరక పోతే ఎమనుకుంటుంది.ఎంతగాకంగారు పడుతుందే!

బస్సు యిక్కడ తనన్ను చేస్తున్న సంగతి ఆమెకు తెలుస్తుందా? తెలిస్తే మరీ కష్టం. ఈ చీకట్లో తానేమై పోతాడోనని గాభరా పడుతుంది.

ఇప్పుడు సుశీల హాయిగానిద్రపోతూ ఉంటుందా? ఈ ఆలోచనకి దామోద రానికి నవ్వువచ్చింది.

'చిన్నబోయిన ముఖంతో, చెక్కిట చెయిజేర్చుకొని దీపం మసకవెలుతుల్లో దిగాలుపడి కూర్చున్న సుశీల రూపం అతడి ఊహా పథంలో మెదలింది. 'పాపం!' అనుకున్నాడు దామోదరం.

ఓకసారి బస్సు రెండు గంటలాల వ్యంగా రమణాపురం చెరినప్పటి వంపు టన క్షాపకం వచ్చిందతడికి - ఆలోచ నకివారం. కొన్ని అనివార్య కారణాల వల్ల బస్సు బయలుదేరడమే గంట ఆల స్యంగా బయలు దేరింది. అంతటితో ఆగక మార్గ మధ్యంలో టైర్ పంక్చర్ గావడమూ, దాన్ని తీసి క్రొత్తదాన్ని తగిలించడం వైగైరా తతంగాలన్నీ పూర్తయ్యేసరికి మరోగంట ఆలస్యం కావడమూ... చివరకెలా గైతేనేం-రెండు గంటలాలస్యంగా రమణాపురం చేరడమూ జరిగింది.

తలవంచుకొని గబగబనడచివస్తున్న తనను బయటి గుమ్మంలో నుంచేచూసి, 'హమ్మయ్య, అంటూ లోపలికి తుర్రు మన్న సుశీలను తాను ఎన్నిజన్మలకైనా మరచిపోలేదు.

కాళ్ళు కడుక్కొని, గదిలో అడుగు పెట్టగానే, మీదవాలిపోయి, అందమైన, ఆకర్షణీయమైన ఆ కళ్లలో నీళ్ళుబుల్ల తిరుగుతుంటే— 'ఇంత ఆలస్యం ఐందేం! ఎంతకంగారుపడిపోయాను!' 'అంటూ తనను ప్రశ్నలతో ముంచెత్తిన సుశీల— ఎన్నిజన్మల సుకృతఫలమో!

తన యెదపై ఒరిగి 'ఒక్కొక్క నిమిషం గడుస్తున్న కొద్దీ ఆమె అను భవించిన వేదనను, మధురమైన మాటల్లో వర్ణించి చెప్పినప్పుడు సుశీల కళ్ళలో కదలాడిన'భయం' గుర్తువచ్చింది దామోదరానికి...

ఉలిక్కిపడ్డాడు దామోదరం!

అంతే అలోచనా స్రవంతికి అన కట్టు పడింది!

"ఏమిటదీ!"

ఒక్కనిమిషం ఆగి నిశ్చలంగా నిలబడ్డాడు.

ఏమీ లేదు!

మళ్లీనడవడం మొదలెట్టాడు.

వెనక తిరిగి అదేశబ్దం!

దామోదరం గుండెజల్లుమనున్నమాట నిజం! వెనక్కితిరిగిచూడాలనుకున్నాడు కాని, అనని చేయడానికి ధైర్యం చాలలే దైంది.

ఎటు చూచినా, నల్లగా, కాటుక ముద్దలా. పామలంలాంటి కటిక చీకటి. నన్నని దాన తుంపర గాలి ఉరుములు, మెరుపులు.

మళ్లీ ఒక్క అడుగు ముందుకు వేశాడు.

వెనక అదే శబ్దం!

దామోదరం వెనుకన్న తట్టు చెమ టతో తడిసిపోసాగింది. అదుపుతున్న గుండెను అరచేత్తో అదిమి పట్టుకొని, చిక్కు చిక్కు మంటూ వెనక్కి తిరి గాడు.

"కాటి చెట్టుకంటే యెత్తుగా ఉండి, చేతులూపుతూ, తలను విరిచు కొను కొని" ఉన్న ఆకారం ఒకటి నల్లగా చిత్రతంగా కనిపించింది. చికటాట్ట హాసం చేస్తూ!!

కెవ్వు మని కేక వేయబోయిన దామోదరానికి గొంతు పెగలేదు. కళ్ళ గట్టిగా నలుపుకొని చూశాడు. ఏమీ లేదు! అంతా తన భ్రమ!!

తుటుల జడ్డ గుండెతో అడుగులు ముందుకు వేశాడు—మళ్లీ అదే తప్పుడు!!

ఈ సారి దామోదరానికి భయం కన్నా ఆశ్చర్యమే ఎక్కువయింది.

"ఏమిటా తప్పుడు!!"

తాని అంత వూర్తిగా తేల్చుకోవా లని ఆగి ఆగి అడుగులు వేస్తూ చూశాడు.

తాను ఆగితే ఏ తప్పుడూ లేదు! తాను నడవగానే వెనకశబ్దం!! అయితే అది యేమిటి మరి?

భ్రమ మాదంలో చిక్కుకున్నప్పుడు మానవుడి వివేకం వనిచేయదు. భయం కరమైన వాతావరణంలో మసలుతున్న వాడు భ్రమ దానికి భయపడతాడు. గోరంతను కొండంతగా ఊహించు కొని గాభరాపడి పోతాడు. పదిమందిలో "పెద్ద ధైర్యవంతుడ్డ'ని ప్రగల్భాలు కొట్టిన వాడు కూడా చీకట్లో, నిర్జ డవిలో, ఒంటరిగా చిక్కుపడితే. అదుపు తున్న గుండె నాపుకోలేడు. అది మానవ నైజం.దామోదరం భయంతో కంపించి పోతూడు.

భయంతో వణికిపోతున్న అతడి మనస్సులో ఒక ఆలోచన మెరుపులా తళుక్కుమంది. ఆ క్షణం తన కళ్ళలో నుండే వస్తున్నంత దగ్గరగా వినబడు తోంది.

వంగి కాళ్ళను పరీక్షగా చూచు కున్నాడు.

తడికాని చెప్పులో. ఎండిపోయిన పుల్ల ఒకటి చిక్కుకొని ఉంది!

దాన్ని చూస్తూ అలాగే అడుగులు వేశాడు. పుల్ల నేలకు తాకుతూ "టప్, టప్" మని చప్పుడు వస్తూంది!

క్షణంలో దామోదరం భయం పటా పంచలై పోయింది. పుల్లనుతీసి కసిగా నేలకు విసిరి కొట్టాడు.

"ఈ పుల్ల తనని యెంత భ్రమ పెట్టింది! నిజంగా ఎంత భయపడి పోయాడు!!"

"అయినా పరిస్థితులెలాటివి మరి" జీవాగా అనుకున్నాడు. దామోదరానికి తన ధైర్యాన్ని తక్కువగా అంచనా వేసుకోవడం ఇష్టం లేదు.

తాపీ విధంగా భయపడ్డట్లు సుశీలతో చెప్పగూడదు. వేళాకోళం పట్టించి తంపగలదు!

ఇంతకూ ఎంత దూరం వచ్చినట్లు! మళ్ళీ హైదూశాడు. పన్నెండున్నరైనా కాలేదింకా! ఒక్క మైలుగూడా రాలే దన్నమాట! నడవాల్సినదూరం బాగానే ఉంది. ఆకాశంవేపు చూశాడు. అంత కంతకూ దట్టమౌతున్నాయే తన్న నుముల్లు పిడిపోతున్నసూచనలెక్కడా కనిపించడం లేదు.

దూరాన యెక్కడో పెద్ద వర్షమే కురుస్తున్నట్లు తల్లగా గాలి వీస్తుంది. దామోదరం నడక వేగం హెచ్చిం చాడు.

కొంత దూరం నిర్భయంగానే నడి చింత గలిగాడు.

"చీకట్లో నడుస్తున్న మనిషి సహ జంగా భయపడతాడు. తప్పనిసరిగా అతడికి దయ్యాలను గురించిన ఆలో చన వచ్చి తీరుతుంది. దాంతో అతడి లోని భయం మరీ పెరిగి పోతుంది. ఆ భయంతో మనిషికి ప్రతిదీ దయ్యమే న్నన భ్రమ యెక్కువవుంది. ఏమీ లేకున్నా ఎదుట ఓ మానవ ఆకారం ఉన్నట్లు భ్రమపడి వణికిపోతాడు మనిషి.అంతేగాని దయ్యాలనేవి నిజంగా ఉండవు."

—ఎవరో చెప్పిందీ, తాను నమ్మేదీ బన ఈ సిద్ధాంతం జ్ఞాపకం వచ్చింది దామోదరానికి.

చెట్టుపైనుండి గుడ్లగూబ విచిత్రంగా అరుస్తూ ఎగిరిపోయింది.

ఉలిక్కిపడి మళ్ళీ సర్దుకున్నాడు. భూత, ప్రేత, పిశాచ గణాల కాదాపా లైన చెట్లమీద గుడ్లగూబలు గూడా ఉంటాయట! చెట్టు కేసి క్రద్ధగా చూశాడు. గాలికి ఆటాలుటూ ఊగుతూ నల్లగా జడల్లాగా కనిపిస్తున్న ఊడలు తప్ప యోమీ కనిపించలేదు.

దామోదరం తనలో తాను నవ్వు కున్నాడు.

"దయ్యాలంటే అంతే, మరేమీ లేదు. అంతా మన భ్రమమాత్రమే!" అనుకున్నాడు.

మళ్ళీ సుశీల జ్ఞాపకం వచ్చింది దామోదరానికి ఆమెకు దయ్యాలంటే భయం ఎక్కువ వాళ్ళదాన్ని ఆమెకు చిన్న తనంలో దయ్యాలను గురించిన ఎన్నో కథలు చెబుతుండేవట. అవిదే సుశీలతో 'అంజనేయ దండకం' కంఠతావట్టించిందట!

ఓ సారి బాళ్ళ తాతగారు ఏదో ఊరుమండి బాగా చీకటయ్యాక తిరిగి వస్తున్నారట. వగరంపూరం వచ్చేసరికి ఓ ఇరవై సంవత్సరాల అమ్మాయి పరుగెత్తివచ్చి, ఆమాంతం మీదపడి, ముద్దెట్టుకొని, చేయి పట్టుకొనిలాగుతూ తన వెంటరమ్మని బలవంతం చేసిం దట! అయన 'అంజనేయ దండకం గడగడా చదివేశారట.అమ్మాయివెనక్కి తిరిగి చూడకుండా పారిపోయిందట!!

అందుకే సుశీలకు ఆ దండకం మీద భక్తి ఎక్కువ.

ప్రతి రాత్రి ఆమె దండకం చదివి మరీ పడుకోవడం గుర్తు వచ్చి నవ్వు కున్నాడు దామోదరం.

ఎందుకైనా మంచిదని చిన్నతనంలో చదువుకున్న 'అంజనేయ దండకం' జ్ఞాపకం ఉందో లేకోనని— 'శ్రీ అంజ నేయం, ప్రసన్నాంజనేయం' అంటూ తనూ ఓసారి చదివి చూసుకున్నాడు. ".....కాకినీ, డాకినీ... .. శాలం బులం నీదు వాలంబులం జుట్టిన నేలం ఒడం గొట్టి ....." దామోదరంలో ఉద్రేకం హెచ్చింది,

గాలి ఒక్కసారి విసురుగా వీచింది. టపటపమని చినుకులు పెద్దగా పడ సాగాయి. దామోదరం అడుగులు వడి వడిగా వేయసాగాడు ఈ చినుకులు తగేంతవరకూ ఏ చెట్టు క్రింద నైనా నిల్చుంటే? అమ్మో ఇంకేమైనా ఉందీ ఆ చెట్టు మీంచే ఏ దయ్యమైనా దభీ మని దూకితే-తనుఅక్కడికక్కడేచచ్చి ఊరుకోడూ...

వడివడిగా నడుస్తున్న దామోదరా నికి పెద్ద శేక వినిపించింది 'ఓయ్' అని గంభీరంగా పిలుస్తున్నట్లు. నడక వేగాన్ని హెచ్చించాడు. నడుస్తూ ఉంటే ఒకసారి మరీ దగ్గరగా. ఒక సారి దూరంగా వినిపిస్తున్నదా శేక!

దామోదరానికి గుండెదడ మళ్లీ ఎక్కువైంది. జాగ్రత్తగా పరిసరాల్ని గమనిస్తూనే వేగంగా నడవసాగాడు.

రోడుకు ప్రక్కగా నాటి ఉన్న పెద్ద పై జా ఎలక్ట్రిక్ స్తంభాలు నల్లగా కనిపిస్తున్నాయి. శేక రక రకాలుగా వినిపిస్తూనే ఉంది. ఆ ధ్వని యేమిటో అతడి కెంతకూ అర్థం కాలేదు. బస పళ్ళ బిగువున నడుస్తూనే ఉన్నాడు.

ఒక్కొక్క స్తంభం దగ్గరకు వచ్చి నప్పుడల్లా ధ్వని పెద్దగా వినిపిస్తూంది. కొంపదీసి ఏ దీ పస్తంభానికో దయ్యం ఉందేమో?

దామోదరానికి కళ్ళు తిరుగు తున్నట్లనిపించింది. వత్తలం ప్రక్కన నిలబడి ఎవరో చేయిదాచి తనను పిలు స్తున్నట్లనిపించింది. యాంత్రికంగా స్తంభం దగ్గరికి నడిచాడుజానచిను కులకు తడి నీళ్ళల్లాగా ఉన్న గడ్డి తప్ప ఏమీ లేదు. ధ్వని మాత్రం యింకా గట్టిగా ఆ స్తంభంలోనే వుడు తున్నట్లుగా ఉంది.

అధ్వని ఏమై ఉంటుంది!!

వరీక్షగా స్తంభాన్ని చూశాడు. కొంగులా ఉన్న ఆ పెద్ద స్తంభానికి అక్కడక్కడ దారంద్రాలున్నాయి. వాటిలో నుండి గాలి వేగంగా దూసుకు పోతుంటే 'టొంయ్' మని శబ్దం వస్తూంది!!

తన భ్రమనూ, పిరికి తనాన్నీ మరో సారి విందించుకున్నాడు దామోదరం. ఈ సారి యేం జరిగినా భయపడ కూడదు.

"దయ్యాలంటే నిజంగా భ్రమేనా? ఇది మనిషై పుట్టిన వాడికి నహజమా? నిజమే కావచ్చు! కాని ఆ భ్రమ మనిషికి కలగడానికి కారణం ఏమిటి? మనిషి యెందు కలా ఊహిస్తాడు?

అసలు 'దయ్యం' అంటే ఏమిటి? 'దైవం'కి 'దయ్యం' విపృతి అంటారు. మరి 'దైవం' అంటేఎంతో శక్తిని ప్రదర్శించే మనిషికి'దయ్యం' అంటే యింత భయం ఎందుకు?— అతడికి అవి సమాధానం దొరకని ప్రశ్నలు.

అనంత భయాందోళనలతో కొట్టు మిట్టాడుతున్న దామోదరం తాను ఊళ్ళోకి వచ్చేసిన సంగతి గమనించనే లేదు. పరిసరాలను హఠాత్తుగా చూచిన అతడు ఆశ్చర్యపోయాడు. 'అప్పుడే ఊళ్ళోకి వచ్చేశానా!" అనుకుంటూ చకచకా సందుమలుపు తిరిగి, తనవెళ్ళ వలసిన యింటిముందు నిల్చుని తలుపు తట్టాడు.

వెంటనే తలుపు తెరుచుకుంది!

కాచిపోయిన కళ్ళతో ఎదురుగా సుశీల!

'వచ్చేశారా!' అంటూ అతడి గుండెలమీద వాలిపోయింది.

రెండు చేతులతోనూ ఆమెను హృద యానికి అదుముకుంటూ "అవును సుశీ! వచ్చేశాను. నీ కోసం! నట్టడవిలో పడిలేచిన సర్వీసు దిగి, కాకుచీకట్లో గాలివానలో, ఉరుముల్లో, పెరుపుల్లో తెగించే వచ్చేశాను," అన్నాడు.

సుశీల ఆనందంగా అతడి కళ్ళ లోకి చూసి నవ్వింది.

• • •

గణగణమంటూ ఏకాంతంలా అరు స్తున్న గడియారపు ధ్వనికి ఉలిక్కిపడి లేచాడు దామోదరం, ఎదురుగాఉన్న కటికిలోనుండి వాకిలి తుర్రుచేస్తున్న పనివమనిషి కనిపించింది. రమణాపురం రేదు—సుశీలా లేదు!

కళ్ల నలుపుకొని! పరీక్షగా చూచిన దామోదరం—"ఇదంతా కలేనా!" అనుకున్నాడు.

నగానికి తెరచి బోల్లాపడి ఉన్న పుస్తకంమీది 'దయ్యాల తంత్రాలు' అన్న అక్షరాలు చెక్కిలింతాలు.

సోవియట్ కథ:

కిచెన్ డ్యూటీ

బ్రీజెనోవ్ కుర్చీపీటమీద తుమతుమ లాడుతూ కూర్చుని, మహా చిరాకు పడుతూవున్నాడు.

తుక్కు, అవతల పారబొయ్యడం మరిచిపోకూ' అంది అతని భార్య.

'ఇన్ని పనులు ఒక్కమారు చేయ డానికి నేనేం మరమనిషిని కాను' అని అతడు రుసరుసలాడేడు.

వాళ్ళ కుటుంబంలో నిర్ణయించు కొన్న దినపరి పాధ్యతల ప్రకారం అత నికి తనేళ వంటయింటి డ్యూటీ. అం దుచేత పొద్దుటినుంచీ అతడు చిరచిర లాడుతున్నాడు. ఇంత అసుకోలేనిస్థితికి వచ్చేస్తున్నాడు.

'ఈ పెరపచెత్త ఎక్కడినుంచి పోగడిందిరా'

అడ్డంలేని ప్రశ్న. సమాధానం అన వసరం. అతని భార్య విని వూరు కుంది.

'ఏదో ఎవట సంవత్సరాది చెట్టు కొమల్ని చెత్తగొట్టడంలో పడేశాడు. అని మధ్యన అడ్డికొన్నాయి. ఎనిమిదో అంతస్థులోవున్న తుత్సలేష్వీలీ కూడ అంత ఎనిచెయ్యగలవాడే. కాని ఇప్పుడు చేసింది తుత్సుయినిక్ అనుకుంటా. బుద్ధిహీనుడు.'

'కోల్యా, మాటతోచనివ్వడం లేదు. ఓ వ్యాసం వ్రాసుకుంటున్నా' నంది అతని భార్య, మృదువుగా.

బ్రీజెనోవ్‌అంకాడు. కొనుకాడూ, పొర పాటయింది, ప్రభుత్వ వ్యవహారాలు చూసుకోకుండా అడ్డుపడుతున్నాడనూ.

తువిడకిమాట తోచనివ్వడంలేదుట. ఓహోహో. రాజకీయధురంధరుడాలు. తన ఆశయాలు కాగితంమీద పెడు తూంటే, తాను వంటింటి బాతాఖానీ ప్రారంభించాడు. కుర్రాణన్నట్లుపోయి, ఏవిమూనుకో మంటూంది, బాలా బాగుంది. నోరు నొక్కేసింది. ఎటు వంటిదక్ పట్టిందిరా. ఏదేళ్ళక్రితం ఎదురుచెప్పగలిగేదా?

ఏదేళ్ళక్రితం వాళ్ళు కొత్తగా పెళ్ళి చేసుకొన్నారు. అప్పుడామె ఒక వాల్ ప్యాక్టరీలో ఏదో సామాన్యమైన పని చేస్తుండేది. అతడుతడువుకొంటున్నాడు. అందేం చెప్పినా ఆమె పరేననేది.చేసేది కాని తిరిగి చూసుకొనేలోపున ఇంటి పనులు. పిల్లలపనులు. వంటపనులు చేస్తూనే ఆమె సాంకేతిక విద్యాలయం పరీక్షలు పాసయింది. కర్మాగారం పేనే జరు అయింది. నగర సోవియట్‌కు ఎన్నుకున్నారు. అతడు స్థానిక గృహ నిర్మాణ విభాగంలో ఇంజనీరుగాచేరాడు. అలాగే వున్నాడు. ఇప్పుడామెది పెద్ద స్థానం. చూస్తుండగా ఒస్తాంకినో టి. వి. గోపురంలాగ ఎదిగిపోయింది. అత డక్కడే పాతుతున్నాడు.

టెలిఫోన్ మోగింది. ఆమె రిసీవరు తీసుకొంది.

హలో...బొను. ఎదురుదును. వస్తే ఇప్పుడే రావచ్చు. ఇంటివద్దనే వుంటా. ఆమె తన ఎడ్రసునిచ్చింది.

ఏమిదరా...ఇంటివద్దనే వుంటా నట అనుకొన్నాడు. బ్రీజెనోవ్. ఎవరో వోటర్లు వస్తారు. తాను వంటింట్లోచేరి గిన్నెలూ, గ్లాసుల మధ్య నిశ్శబ్దంగా కూర్చోవాలి. బాగ్లేయకాదుడు మాత్రై మ్యనోవ్‌తో కూర్చుని కబుర్లు చెప్పుకో వలసినవాడికీదుర్గతి. వంటింటి మాట మరిచి నిన్న ఆయనకి వస్తానని మాట యిచ్చాడు. ఈసేత ఫోన్‌చేసి పనుందని క్షమార్పణ చెప్పుకున్నాడు. ఎన్నో అవార్డులు తెచుకొన్న ఆ గాయకుడితో తనకు స్నేహం వుండడం అతనితోంతో గర్వం. అయితే వాళ్ళుకలుసుకొన్న ప్పుడు మాట్లాడుకొనేది సంగీతంగురించి కాదు. ఏదో గప్పాలు, తదరంగంఆడు కొనేవారు.

ఆపీసుకెళ్ళినప్పుడు 'నిన్నంతా మాత్రై మ్యనోవ్‌తో కబుర్లతోనే గడిచి పోయిం'దని గొప్పగా చెప్పుకొనేవాడు.

అతని భార్య రానుకొంటూనేవుంది. అతడు ఉడికిపోతున్నాడు. 'నేను అది చెప్పినట్లల్లా చెయ్యాలేమిటి? ఆ చెత్త తరవాత పారపొయ్యొచ్చు'ననుకున్నాడు తవ్వించినట్లు ఎడక కుర్చీలో కూర్చుని పేపరుతీశాడు.

తడువుజరగలేదు. మనుకుపట్టింది. హఠాత్తుగా ఉలికిపడిలేచాడు. 'చెత్త తట్టా బయటికి తీసుకెళ్ళేప్పుడు లిఫ్ట్ నిండా పడనివ్వకేం? 'అంది భార్య. వంటింట్లోకి వెళ్లి చెత్తతో నిండివున్న బకెట్ తీసుకొన్నాడు. చెయ్యి దాచి అంతదూరాన పట్టుకొని లిఫ్ట్‌లోకి నడిచాడు.

చెత్తతుండి దగ్గర మునలి పిడో ర్కిన్ ఎదురయ్యాడు. 'ఇదే వరస, అది పట్టుకెళ్లు. ఇది పట్టుకెళ్లు అంటూ ఒకటే అజ్ఞ. మీ అవిదేంచేస్తూంది? నిగనేనుకుంటుందా?'

'వ్యాసం వ్రాసుకుంటూంది'

'మా అవిడ కెలివిజన్‌ముందు కైలా యించింది'

'అడవాళ్ళకి స్వాతంత్ర్యంవచ్చింది కదా' అని బ్రీజెనోవ్ చిరునవ్వు తెచ్చి పెట్టుకొన్నాడు.

'బాగానే వుంది పెళ్లు.

తిరిగివచ్చేప్పుడు లిఫ్ట్‌లో మాత్రై మ్యనోవ్ ఎదురయ్యాడు. 'ఇక్కడేం చేస్తు న్నావ'ని అతనినే అడిగేడు.

బ్రీజెనోవ్ స్నేహితుడికకనబడకుండా బకెట్‌వెనక్కి పెట్టుకొంటూ 'నేనుండేది ఇక్కడ' అన్నాడు.

'ఇకనేం, ఓ చిన్న సాయం. మరో జోవా వుంటేదెక్కడ!'

'మరోజోవా నా భార్యే'

చెప్పేవెకాదు' అయితే బ్రీజెనోవ్ నీ మారు పేరా!' 'ఆమె తన పుట్టింటిపేరే వాడుతుంది.' అదృష్టవంతుడివి'అంటూ మీదపడడం, తలుపుతెరుచుకొని,అతడు గదిలోకితూలడం జరిగింది.

'మీ మాటలకి అడ్డంరాలేదు కదా' అంటూ తెగ ఆయాసపడ్డాడు.

'లేదు లేదు. నీ భార్యా పరిస్థితిఅంతా చెప్పావు. థ్యాంక్స్, క్రమయిచ్చా. క్షమించండి'.

బ్రీజెనోవ్ మిత్రుడ్ని సాగనంపాడు.

'నీ భార్యను గురించి ఎప్పుడూ చెప్పలేదేం. చాలా తెలివిగలది. చక్క నిదికూడా. ఎప్పుడూ ఇంటికి రమ్మనేవా అనలేదు. కొటుక్కు తినేస్తామనుకున్నా వేం?'

'హెం ఏంమాట అన్నావయ్యా?' అంటూ బ్రీజెనోవ్ అనందపడిపోయాడు.

'నువ్వొస్తే మహాభాగ్యం అనుకుం టాం'

బ్రీజెనోవ్ తిరిగి వచ్చాడు.

'సెలు. వంటఎసలో నేనూ సాయం చేస్తా' నని అతని భార్యలేచి కాగితాలు సర్దేసింది.

'అక్కర్లేదు. ఏమీవద్దు' అని బ్రీజెనోవ్ మహానందంతో అత్యంతరం తెలిపాడు. 'నేను చేసేస్తా. ఈసేతవంతు నాది. ఎలాచేస్తానోచూడు'. అంటూ అతడు వంటింట్లోకి నడిచాడు.

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!

హస్త ప్రయోగం,అతిగమన చిన్నదై అవసర కాలంలో అసంతృప్తి,శుక్రనష్టము, నపుంసకత్వము,హెర్నియా, చర్మవ్యాధులు,పోస్టు టైరాలా కూడా వైద్యంచేయబడును. వరిబీజము(బుర్దు)మాత్ర వ్యాధులు అతిమీత్రీ లేకుండు రుండు.

డా॥దేవర, ఫోన్ 551, చీరాడి గుడివర్గ,తెలిరి.

ఆంధ్ర: 9-ఏ, 43వ తీ స్ట్రీట్, మద్రాసు-17.



లాసా
స్పెషల్ టీ
లంసా
చాకొలెట్ టీ

ఒకసారి ప్రయత్నించి రుచి చూడండి మళ్ళీ వదలిపెట్టరు

నీలగిరి టీ ఎంపోరియం
మోజంజాహీ మార్కెట్, హైదరాబాద్

ఎంపిక మీదే!.....
సీజన్ ప్రకారం వాణ్యత, డిజైన్లు.....
ఆకర్షణీయమైన అత్యధిక శ్రేణి.....
అనుకూలమైన ధర.....
అదే.....

NAGDA
SUITING

A BCI PRODUCTS
తయారీదారులు:
విజై టెక్స్‌టైల్స్
కైలాస్‌మార్కెట్, సికింద్రాబాద్.500003, ఫోన్:78873

ఏజంట్లు:
రథి అండ్ కంపెనీ
పాన్‌బజార్, సికింద్రాబాద్.500003, ఫోన్: 77414

ఉత్పత్తి చేయబడిన
భారత్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, బిర్లాగ్రామ్, నగ్ద (మ. ప్ర.)

RADEUS/GCH-AMZA

7-విటమిన్ల ఫార్ములా
ఆరోగ్యం మరియు పెరుగుదల కోసం
అమూల్ మిల్క్ ఫుడ్ పాపల కొరకు

ప్రొటీన్, కార్బొహైడ్రేట్స్, క్రొవ్వు పదార్థం, అవసరమైన విటమిన్లు మరియు ఖనిజ పదార్థములు కలిగియున్నది. నవీపాపలకు మొట్టమొదటి నారం నుంచే కావలసిన పౌష్టిక ప్రమాణంలో, విటమిన్ ఎ కళ్ళ కాంతి కొరకు, విటమిన్ బి1 బలమైన నరములకు సమకూరుస్తుంది. విటమిన్ బి2 ఆరోగ్యకరమైన నోరు. విటమిన్ సి ఆరోగ్య కరమైన చర్మము కొరకు. మరియు అరుగుదల తీర్థము జేసుటకు శక్తి కొరకు. విటమిన్ బి6 కండరాలకు బలాన్ని (విస్తృతి. విటమిన్ పి అంటురోగములు రాకుండా నిరోధిస్తుంది. విటమిన్ డి ఎముకలను గట్టి పరస్తుంది.

ఉచితం
కరపత్రమునకు వనూదారు మరియు అడ్రస్ రాసి పంపండి 50 పైసలు స్టాంపులు జతపరచి పేరిక్ బ్రాంచ్: పోస్టు బ్యాగ్ 10124, బొంబాయి-400 001.
ఇంగ్లీషు, హిందీ, మరాఠీ, గుజరాతి, తమిళం, తెలుగు, మళయాళం, కన్నడలలో కొరకును.

అమూల్ మిల్క్ ఫుడ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్, ఆనంద్.

కలనైనా....

జేరడమూ జరిగింది.

తలవంచుకొని గబగబనడచివస్తున్న తనను బయటి గుమ్మంలో నుంచేచూసి, 'హమ్మయ్య, అంటూ లోపలికి తుర్రు మన్న సుశీలను తాను ఎన్నిజన్మలకైనా మరచిపోలేదు.

కాళ్ళు కడుక్కొని, గదిలో అడుగు పెట్టగానే, మీదవాలిపోయి, అందమైన, ఆకర్షణీయమైన ఆ కళ్లలో నీళ్ళుబుల్ల తిరుగుతుంటే— 'ఇంత ఆలస్యం ఐందేం! ఎంతకంగారుపడిపోయాను!' 'అంటూ తనను ప్రశ్నలతో ముంచెత్తిన సుశీల— ఎన్నిజన్మల సుకృతఫలమో!

తన యెదపై ఒరిగి 'ఒక్కొక్క నిమిషం గడుస్తున్న కొద్దీ ఆమె అను భవించిన వేదనను, మధురమైన మాటల్లో వర్ణించి చెప్పినప్పుడు సుశీల కళ్ళలో కదలాడిన'భయం' గుర్తువచ్చింది దామోదరానికి...

ఉలిక్కిపడ్డాడు దామోదరం!

అంతే అలోచనా స్రవంతికి అన కట్టు పడింది!

"ఏమిటదీ!"

ఒక్కనిమిషం ఆగి నిశ్చలంగా నిలబడ్డాడు.

ఏమీ లేదు!

మళ్లీనడవడం మొదలెట్టాడు.

వెనక తిరిగి అదేశబ్దం!

దామోదర